ప్రజాశక్తి

శనివారం 3 మే 2025   8 పేజీలు



గుంటూరు



పల్నాడు



ప్రారంభోత్సవం చేస్తున్న ప్రధాని మోడీ

అమరావతికి కొత్త శక్తినిస్తాం

- రాజధానికి అండగా ఉంటాం
- రూ.49 వేల కోట్ల అంచనాలతో నిర్మాణాలకు ప్రధాని మోడీ శ్రీకారం
- రాష్ట్రానికి అండగా ఉంటామని భరోసా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతి నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడి అన్నారు. అమరావతి రాజధాని పనులను ప్రధాని శుక్రవారం పున్ణ ప్రారంభించారు. రాష్ట్ర సచివాలయం వెనుక వైపున ఏర్పాటు చేసిన సభా వేదిక నుండి రూ.49 వేల కోట్ల అంచనాలో రూపొందించిన అమరావతి నిర్మాణాలకు ఆయన స్విచ్ఆన్ చేసి ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలు ప్రాజెక్టులకు సంబంధించి రూ.58 వేల కోట్ల పనులకు ప్రధానమంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పవిత్రమైన అమరావతి భూమిపై నిలబడి తాను కేవలం ఒక నగరాన్ని మాత్రమే కాకుండా ఒక కల నిజమవుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఒక కొత్త అమరావతి ఒక కొత్త ఆంధ్రను చూస్తున్నానని న్నారు. 'అమరావతి అనేది సంప్రదాయం, పురోగతి కలిసి నడిచే భూమి, దాని బౌద్ధ వారసత్వం యొక్క శాంతి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించే శక్తి రెండింటినీ స్వీకరిస్తుంది' అని ప్రధాని వ్యాఖ్యానించారు. తాను ప్రస్తుతం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ప్రాజెక్టులు కేవలం కాంక్రీట్ నిర్మాణాల గురించి మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షలు, భారతదేశం యొక్క అభివృద్ధి దక్పథానికి బలమైన పునాది అని చెప్పారు. దేవతల రాజధాని అమరావతి పేరు ఆంధ్రప్రదేశ్ రాజధాని కావడం సంతోషదాయకమన్నారు. భారతదేశం అభివృద్ధి వైపు పయనించే మార్గాన్ని బలోపేతం చేసే 'స్వర్ణ ఆంధ్ర' సృష్టికి సానుకూల సంకేతమని చెప్పారు. అమరావతి 'స్వర్ణ ఆంధ్ర' దార్శనికతకు శక్తినిస్తుందని, దీనిని పురోగతి మరియు పరివర్తనకు కేంద్రంగా మారుస్తుందని అన్నారు. 'అమరావతి కేవలం ఒక నగరం కాదు అది ఒక శక్తి, అది

2లో



సభలో ఆకుపచ్చ కండువాలు చూపుతున్న రైతులు

ప్రజల ఆకాంక్షల మేరకు నిర్మాణం

- 'నా రాజధాని' అని ప్రతి ఒక్కరూ గర్వించాలి
- అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభలో

ముఖ్యమంత్రి చంద్రబాబు



సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజల ఆకాంక్షల మేరకు అమరావతి నిర్మాణం జరుగుతుందని సిఎం చంద్రబాబు చెప్పారు. వెలగపూడిలో శుక్రవారం సాయంత్రం జరిగిన అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభలో సిఎం మాట్లాడారు. అమరావతి కేవలం ఒక నగరం కాదని, 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల సెంటిమెంట్‌గా అభివర్ణించారు. ప్రజల ఆత్మగౌరవానికి, ఆత్మవిశ్వానికి, ఆశలకు, ఆకాంక్షలకు ప్రతి రూపమన్నారు. తాము అద్భుత రాజధాని నిర్మాణం తలపెడితే.... తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం విధ్వంసం చేసిందని, నాటి ప్రభుత్వ దమనకాండపై రైతులు, కూలీలు, మహిళలు తిరుగులేని పోరాటం చేశారని అన్నారు. ఈ సమయంలో జరిగిన న్యాయ పోరాటంలో న్యాయస్థానాలు అమరావతిని బతికించాయన్నారు. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుందన్నారు. 10 నెలల్లో సవాళ్లను అధిగమించి, కేంద్ర సహకారంతో అమరావతి నిర్మాణాలను పట్టాలెక్కించామని, రాష్ట్రంలో ప్రతి పౌరుడు సగర్వంగా 'నా రాజధాని అమరావతి' అని చెప్పుకునేలా నిర్మిస్తామని అన్నారు. రూ.49 వేల కోట్లతో 74 పనులకు ప్రధానితో శంకుస్థాపన చేయించామని, ప్రపంచ స్థాయి ప్రజా రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తామన్నారు. 30 శాతం ప్రాంతం పచ్చదనం, జలవనరులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని, నవ నగరాలను రాజధానిలో భాగంగా ఉంటాయని అన్నారు. ప్రపంచ స్థాయి సంస్థల ఏర్పాటుతో అమరావతి హెల్త్, ఎడ్యుకేషన్ హబ్‌గా ఉండబోతోందన్నారు. జపాన్ మియావాకీ తరహా పచ్చదనం పెంచే విధానాన్ని

2లో



సిపిఎం సత్తెనపల్లి పట్టణ నాయకులు అవ్వారు ప్రసాదరావును గృహ నిర్బంధంలో ఉంచిన పోలీసులు

మోడీ సభ వేళ సిపిఎం నాయకుల గృహ నిర్బంధం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాజధాని పున:ప్రారంభానికి ప్రధాని మోడీ రాక సందర్భంగా సత్తెనపల్లి నియోజకవర్గంలోని సిపిఎం నాయకులను పట్టణ పోలీసులు గృహ నిర్బంధం చేయడాన్ని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్థానిక పుతుంబాక భవన్లో విలేకర్లతో మాట్లాడారు. రాజధాని నిర్మాణానికి సిపిఎం వ్యతిరేకం కాదని, ఈ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

2లో



కలెక్టరేట్‌లో ఏవోకు వినతిపత్రం ఇస్తున్న డ్రైవర్లు, సిఐటియు నాయకులు

తల్లీబిడ్డను ఇళ్లకు భద్రంగా చేరుస్తున్నా..

మా జీవితాలకు భద్రత కరువు

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ల నిరసన - కలెక్టరేట్‌లో వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తల్లీబిడ్డల రక్షణ, భద్రతకు భరోసానిస్తూ ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవం కోసం వచ్చే పేద గర్భిణులను, ప్రసవానంతరం బాలింతలను జాగ్రత్తగా వారి ఇంటికి చేర్చే 102 తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్లు తమ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నరసరావుపేట కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి కలెక్టరేట్‌లో ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.సాంబశివరావు మాట్లాడుతూ నెలలు నిండిన గర్భిణులను కాన్పు కోసం ఇంటి నుండి వాహనంలో తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చడం, అనంతరం తల్లీబిడ్డను క్షేమంగా ఇంటికి చేర్చడం వంటి విధులు సమర్థవంతంగా

2లో

గేయాలు ఆలపిస్తున్న గాయకులు





సైదా ఏకపాత్రాభినయం



మోహిత భరతనాట్యం

ఘనంగా మేడే సాంస్కృతిక సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిఐటియు గుంటూరు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గుజ్జనగుండ్ల సెంటర్‌లో గురువారం రాత్రి సాంస్కృతిక సంబరాలు ఘనంగా నిర్వహించారు. శ్రామిక గేయాలు, వివిధ కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గాయకులు పి.వి.రమణ, లెనినా, లూథర్‌పాల్, నాగరాజు, కిన్నర్ తదితరులు శ్రామిక, అభ్యుదయ గేయాలు ఆలపించారు. మున్సిపల్ వర్కర్ శ్రీనివాస్ కుమార్తె జి.మోహిత భరత నాట్యం ఆకట్టుకుంది. అవాజ్ నాయకులు షేక్.సైదా ఏకపాత్రాభినయం అలరించింది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.నళినీకాంత్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.సత్యనారాయణ, బి.ముత్యాలరావు, షేక్.బాషా, ఖాసింవలి పాల్గొన్నారు.



గృహ నిర్బంధంలో కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రధాని మోడీ రాజధాని పర్యటన నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. మోడీ పర్యటన సందర్భంగా ర్యాలీలు, నల్ల బెలూన్ల ఎగురవేయడం వంటి చర్యలకు పాల్పడాతరన్న సమాచారం పేరుతో వీరిని గృహ నిర్బంధంలో ఉంచినట్టు పోలీసు వర్గాలు తెలిపాయి. మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి, పలువురు ఎన్ఎస్‌యుఐ నాయకులను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.



మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్

మోడీ సభ వేళ సిపిఎం నాయకుల గృహ నిర్బంధం

(మొదటి పేజీ తరువాయి)

వి.శ్రీనివాసరావుకు కూడా ఆహ్వానం పంపారని గుర్తు చేశారు. అయితే సభకు వెళ్లవద్దంటూ సిపిఎం నాయకులు ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. ఈ సభను, మోడీ పర్యటనను అడ్డుకునే ఆలోచన సిపిఎంకు లేదని, అలా అడ్డుకోవాల్సి వస్తే సిపిఎం బహిరంగంగానే ప్రకటిస్తుందని అన్నారు. గురువారం రాత్రి సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అవ్వారు ప్రసాద్‌రావు ఇంటిని పోలీసులు సోదా చేయడం, శుక్రవారం ఉదయం గార్లపాడు బస్టాండ్ సెంటర్లో కార్మికుల అడ్డాల వద్ద ఆయనను చుట్టుముట్టడం, ఆయనను ఇంట్లో నిర్బంధించి ఇద్దరు కానిస్టేబుళ్లను కాపలాగా పెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్, ముప్పాళ్ల మండల కార్యదర్శి జి.బాలకృష్ణ ఇళ్ల వద్ద, సిపిఎం కార్యాలయం వద్ద పోలీసులను ఉంచి హౌస్‌లు చేసి ఆయా ప్రాంతాల్లో భయానక వాతావరణాన్ని సృష్టించటం సరికాదన్నారు. ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న ఆయా ప్రభుత్వాలు చేస్తున్న తప్పులను ఎత్తి చూపిస్తూ ప్రశ్నించేది సిపిఎం అని, ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్యం కాదని అన్నారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేంద్రం నుండి అప్పుగా కాకుండా గ్రాంట్‌గా రాబట్టేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి చేయాలని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు జె.రాజకుమార్, ఎం.హరిపోతురాజు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ ఏర్పాట్లను పర్యవేక్షించిన జెసి

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ప్రోటోకాల్ ఏర్పాట్లను కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫరీన్ జైద్, కెఆర్ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, గుడివాడ, ఉయ్యూరు కొవ్వూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, రాణి సుస్మిత, ఎస్సీ సంక్షేమ సాధికార అధికారి షేక్ షాహిద్ బాబు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎంకేఎల్ రెడ్డి, గన్నవరం ఎయిర్పోర్ట్ ఆపరేషన్స్ హెడ్ వినీత్ కుమార్, సహాయ మేనేజర్ శ్రీలేఖ పర్యవేక్షించారు. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) ఉన్నతాధికారులు, కష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రధానమంత్రి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమరావతిలో జరిగిన ప్రత్యక్ష కార్యక్రమాన్ని వారు వీక్షించేందుకు వీలుగా వెయిటింగ్ హాల్లో టీవీలను ఏర్పాటు చేశారు.

మా జీవితాలకు భద్రత కరువు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహిస్తున్నామన్నారు. ఏడేళ్ల నుండి తాము పని చేస్తున్న అరబిందో సంస్థ రూ.8800 మాత్రమే వేతనం ఇస్తోందని, సంస్థ చెల్లించాల్సిన పిఎఫ్ వాటాను కూడా డ్రైవర్ల వేతనాల నుండి మినహాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఆప్కాస్‌లో చేర్చి కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సిఐటియు నరసరావుపేట మండల కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ మాట్లాడుతూ ఆస్పత్రుల్లో జరిగే ప్రతి ప్రసవానికి సంబంధించిన వివరాలు మాత, శిశు సంరక్షణ పోర్టల్లో నమోదైన వివరాలు ద్వారా బాలింతలను క్షేమంగా ఇంటికి తరలిస్తారని, బాలింతను వాహనంలో ఎక్కించుకున్నప్పుడు, ఆమెను ఇంటి దగ్గర దించాక యాప్‌లో డ్రైవర్ ఫొటో అప్లోడ్ చేసే క్రమంలో యాప్ సక్రమంగా పని చేయక డ్రైవర్లు పని ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. వారాంతపు, పండుగ శెలవులు, ఇంక్రిమెంట్లు, పిఎఫ్, ఇఎస్ఐ తదితర సౌకర్యాలు చట్ట ప్రకారం అమలు చేయాలన్నారు. సిబ్బందిని ఏజెన్సీ ద్వారా నియమించినా ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ పరిధిలో పని చేస్తున్నట్లు పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అరబిందో యాజమాన్యం మారుతున్న నేపథ్యంలో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఔట్సోర్సింగ్ డ్రైవర్ల వేతనం రూ.18,500 చెల్లించాలని, సెల్‌ఫోన్ ఇవ్వాలని, రీఛార్జి



మొత్తం చెల్లించాలని, అదనంగా చేస్తున్న హైరిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్, సివియర్ ఎనిమిక్ ప్రెగ్నెంట్ ఉమెన్ సేవలకు అదనపు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడితే ఆరోగ్య బీమా, ఎక్స్‌గ్రేషియా, ఇన్సూరెన్స్ సౌకర్యాలు, రూ.7లక్షల ఎక్స్‌గ్రేషియో, మట్టి ఖర్చులు, 8 గంటల పని విధానం అమలు చేయాలని కోరారు. వాహనాల మరమ్మతులు చేయించాలని, ప్రమాదాలు జరిగినప్పుడు వాహన రిపేర్లను యాజమాన్యమే భరించాలని, వాహనాల సంఖ్యను బట్టి అదనపు, బఫర్ సిబ్బందిని నియమించాలని, ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

అమరావతికి కొత్త శక్తినిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



ఆంధ్రప్రదేశ్ ను ఆధునిక రాష్ట్రంగా మార్చే బలం, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చే శక్తి' అని మోడి తెలుగులో అన్నారు. దేశంలో రక్షణ రంగాన్ని ఎంతో బలోపేతం చేస్తున్నామని, నాగాయలంకలో మిస్సైల్ టెస్టింగ్ రేంజ్ ఏర్పాటుతో రక్షణ రంగం బలోపేతం అవుతుందన్నారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోడీ కష్ణాజిల్లాలోని నాగాయలంక మండలం గుల్లలమోదలో క్షిపణి ప్రయోగ పరీక్షా శ్రేణి నిర్మాణానికి అమరావతి నుండి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ అమరావతి రైతులు గత ఐదేళ్లుగా సాగించిన ధర్మ పోరాటంలో విజయం సాధించారని, రైతుల అలుపు లేకుండా చేసిన పోరాటం చారిత్రాత్మకమైందని అన్నారు. రాజధాని రైతులు చేసిన త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర పురపాలక మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ ఎటువంటి స్వార్థమూ లేకుండా అమరావతి రైతులు చేసిన త్యాగం వెలకట్టలేనిదని, అమరావతి కోసం ఎన్నో త్యాగాలు చేశారని అన్నారు. ప్రపంచంలోనే టాప్ 5 రాజధానుల్లో అమరావతి ఒక రాజధానిగా నిర్మించాలనే లక్ష్యంతో 2014-19లోనే రూ.41 వేల కోట్ల పనులు ప్రారంభించి, దాదాపు రూ.9 వేల కోట్ల పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వ నిర్వాకంతో గడిచిన ఐదేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తిగా



నిలిచిపోయాయన్నారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబుపై కక్షతో అమరావతిని చంపాలని చూశారన్నారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్కకాదన్నారు. ఇక మనకు తిరుగులేదు...అమరావతి అన్ స్టాపబుల్! అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు భూపతిరాజు శ్రీనివాస వర్మ, రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షల మేరకు నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తామని, గ్రీన్ ఎనర్జీతో పర్యావరణ అనుకూలంగా రాజధాని నిర్మాణం ఉంటుందని, ఇన్ లాండ్ వాటర్ వేస్, సైక్లింగ్ ట్రాక్స్, డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టం, వాకింగ్ పాత్ తెస్తామని వివరించారు. ఎక్స్‌ఎల్‌ఆర్ఐ బిజినెస్ స్కూల్, గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహననాయుడు, శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, మంత్రులు నారా లోకేష్, నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

నీట్ యుజి-2025 నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-గన్నవరం

స్థానిక వియస్ సెయింట్ జాన్స్ హయ్యర్ సెకండరీ స్కూల్ , గన్నవరంలో మే 4న నీట్ యుజి- 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామని పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఎంబిబియస్, బిడిఎస్ అడ్మిషన్ లకు సంబంధించి జరిగే ప్రవేశ పరీక్షలకు 480 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకూ ఆఫ్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరూ నిర్ణీత సమయంలో హాజరు కాగలరని , నిర్ణీత సమయం తరువాత ఒక నిమిషం ఆలస్యమైన అనుమతివ్వరని తెలియజేశారు. నిర్ణీత సమయంలో సెంటర్‌కు చేరుకొనునట్లు ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ సూపర్నిడెంట్ కుమారి. ఎన్ యానీమాథ్యూస్ , డిప్యూటీ సెంటర్ సూపర్నిడెంట్ డా? కంకట సుబ్బారావు పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

క్రీడాకారులు ముప్పై ఏళ్ల కలను కూటమి ప్రభుత్వం నేడు సాకారం చేసిందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఏపీలో క్రీడాకారులకు రాత పరీక్ష లేకుండా 3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్‌తో ఉద్యోగాలు కల్పించడమే దీనికి నిదర్శనమని శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. మెగా డిఎస్‌సిలో భాగంగా స్పోర్ట్స్ కోటా కింద 421 ప్రభుత్వ పాఠశాల ఉద్యోగాలకు రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించిందని వెల్లడించారు. మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్, ఏపీ మోడల్, ఏపీ రెసిడెన్సియల్, ట్రైబల్, సోషల్ వెల్ఫేర్ విద్యాసంస్థల్లో ఉద్యోగాలు భర్తీకానున్నట్లు వివరించారు. దరఖాస్తుల స్వీకరణకు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించిందని, నుంచి మే 31వ తేదీ వరకూ దరఖాస్తుల స్వీకరణకు గడువు ఉందని తెలిపారు. సీనియర్ క్రీడా విభాగం మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ, రాష్ట్ర స్థాయి ఫైనల్ కమిటీల ద్వారా తుది జాబితాని పాఠశాల విద్యాశాఖకు నియామక ఉత్తర్వులు కోసం సమర్పిస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం డిస్ట్రిక్ట్ అండ్ జోనల్ వారీగా కేటాయించబడిన పోస్టుల వివరాలను ఆయన విడుదల చేశారు.

నేలరాలిన మామిడి

ప్రజాశక్తి - వత్సవాయి

వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాల్లో శుక్రవారం అర్థ రాత్రి వీచిన గాలులకు మామిడి చెట్లకు ఉన్న కాయలు నేల రాలిపోయాయి. ప్రతి చెట్టు నుండి సుమారు 75శాతం మామిడికాయలు రాలిపోయినట్లు కౌలుదారులు ఆందోళన చెందుతున్నారు. లక్షల్లో కౌని, ఎరువులు వేసి, నీళ్లు పెట్టి, పూత పింద రాలకుండా మందులు కొట్టి కాయలను కాపాడుకుంటే ఈ అకాల వర్షాల వల్ల, గాలి దుమ్ము వల్ల, ఈదురుగాలులకు మామిడికాయలు రాలిపోవడంతో తీవ్ర నష్టానికి గురవుతున్నావని కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తుంటే ఈ తుఫాను వల్ల నష్టం వాటిల్లుతుందని పేర్కొంటున్నారు. రైతు దగ్గరికి వెళ్లి కౌలు ధర తగ్గించుకున్న తగ్గించే పరిస్థితి కనిపించడం లేదని వాపోతున్నారు. దీంతో కౌలు రైతులకు నష్టం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపరిహాయాన్ని అందించాలని రైతులు కోరుతున్నారు.

ప్రయివేటు టీచర్లపై అడ్మిషన్ల ఒత్తిడి

అడ్మిషన్ చేయకుంటే జీతాలు కట్ .. లక్ష్యం పూర్తయితేనే ఉద్యోగం పదిలం ...

మండుటెండలో క్యాంపెయిన్ ... సిబ్బందికీ తప్పని తిప్పలు



అడ్మిషన్ల క్యాంపెయిన్‌లో ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయినులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో విద్య వ్యాపారంగా మారి విద్యా సంస్థలు వాణిజ్య సంస్థలుగా మారాయని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు వ్యాపారమే ధ్యేయంగా పనిచేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కన్వీనర్ కె.సాయి కుమార్ విమర్శించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వీధికి ఒకటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టుకొచ్చాయని కార్పొరేట్ హంగులతో తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నా యన్నారు. అడ్మిషన్లు పెంచుకోవడానికి ఉపాధ్యాయులకు టార్గెట్లు విధిస్తూ మండుటెండలో ఇంటింటికి క్యాంపెయిన్ చేయిస్తున్నారన్నారు. మీ పిల్లలను మా విద్యాసంస్థల్లో చేర్చండంటూ ప్రాధేయపడు తున్నారన్నారు.

ఏప్రిల్ నుంచి అడ్మిషన్ల వేట..

ప్రవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలల సిబ్బంది జూలై నుంచి అడ్మిషన్లు వేయటం మొదలు పెట్టారు. పిఆర్ఓల పేరుతో సిబ్బందిని నియ మించుకొని పదో తరగతి చదువుతున్న విద్యార్థుల చిరునామాను సేకరించి వారి ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను బతిమిలాడుకుంటున్నారు. ఇప్పుడే అడ్మిషన్లు చేయించుకుంటే ఫీజుల్లో రాయితీ ఇస్తామని చెప్పి నమ్మ పలుకుతున్నారు.

వేధిస్తూ.. టార్గెట్లు విధిస్తూ

జిల్లాలో దాదాపు 1200 పైగా ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ ఉన్నాయి. ఈ పాఠశాలలో దాదాపుగా 40వేల మంది వరకు సిబ్బంది పనిచేస్తున్నారు. వీరికి ఆయా పాఠశాలలో నిర్వాహకులు ప్రస్తుత విద్యా సంవత్సరానికి గత సెప్టెంబర్ అక్టోబర్‌లోనే అడ్మిషన్ టార్గెట్లు విధిస్తున్నారు. మార్చి, ఏప్రిల్‌లో పరీక్షలు కాగానే పూర్తిస్థాయిలో టార్గెట్‌ను రీచ్ అవుతేనే జీతం, ఉద్యోగం రెండు పదిలమంటూ హుకుం జారీ చేయడంతో అయోమయ పరిస్థితిలో ఉద్యోగులు పని చేస్తున్నారు.

మోసపోతున్న తల్లిదండ్రులు

ప్రయివేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రత్యేకతలను గ్రాఫిక్స్‌లో చూపించడంతో తల్లిదండ్రులు మోసపోతున్నారు. ప్రభుత్వ, స్థానిక ప్రైవేట్ పాఠశాలలను మించి తమ విద్యాసంస్థలో సౌకర్యాలున్నాయని చెబుతున్నారు. రోజువారి టెస్టులు, రోజు స్టడీ అవర్స్, కంప్యూటర్, లైబ్రరీ, ల్యాబ్, ప్రతి పండుగ సెలబ్రేషన్స్, ఆటపాటలతోపాటు కరాటే కార్యక్రమాలు, ఉద్యోగులకు బదిలీ అయితే అదే చోట ఉన్న తమ బ్రాంచ్‌కు బదిలీ సౌకర్యం కల్పిస్తామని కార్పొరేట్ స్కూల్ సిబ్బంది వివరిస్తున్నారు. విద్యార్థులను పాఠశాలల చేర్చుకొని అడ్మిషన్ ఫీజు కట్టించుకునే వరకు పాఠశాల ఫీజు మాత్రమే చెబుతారు. ఫీజు చెల్లించిన తర్వాత బస్సు ఫీజు, యూనిఫామ్, బుక్స్ ఫీజ్ అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.

టార్గెట్ వేదన

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేసే సిబ్బందిపై టార్గెట్ వేదన అధికమవుతుంది. ఇదివరకు పిఆర్ఓ విభాగాన్ని ఏర్పాటు చేసుకుని అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టేవారు. కొంతకాలంగా అక్కడ పనిచేసే బోధన, బోధ నేతర సిబ్బందితో అడ్మిషన్లు చేయిస్తున్నారు. చాలీచాలని జీతం, వింట చాకిరితో సతమతమవుతున్న వారిపై టార్గెట్ అదనపు భారమవుతోంది.. దీనిపై విద్యా శాఖ, కూటమి ప్రభుత్వం ఇలాంటి వాటిపై స్పందించాలన్నారు.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.971/2023

బిట్వీన్:
గరికపాటి శ్రీ కాంత్ ...పిటీషనరు
మరియు
కంచుస్థంభం సుబ్బారావు వగైరాలు ...రెస్పాండెంట్లు
టు,
ఆర్-2: బాలాజీ అత్తిలి, తండ్రి.కోటేశ్వర రావు, నివాసం.వడ్డేశ్వరం గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.
(లారీ డ్రైవర్ ,నెం. AP 16 TX 4539)

పై నెంబరు యం.వి.ఓ.పి.లోని పిటీషనరు యాక్సిడెంటులో తగిలిన గాయములకు నష్టపరిహారం కొరుచూ దాఖలు చేసిన పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:27-06-2025 కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:27-06-2025

ఎల్.శ్రీహర్ష,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి తెనాలి వారి కోర్టులో
ఓ.యస్.నెం.581/2024

బిట్వీన్ :
శ్రీ పాలశెట్టి తేజ .... వాది
ఎదిరి
కోట జయలక్ష్మి మాణిక్యం అండ్ 3 అదర్స్ .... ప్రతివాదులు
టు,
3వ ప్రతివాది :
Kota Lakshmi Sairupini, D/o late Lakshmi Satyanarayana, aged 37 years, Hindu, H.No. 18-5-2, Gorre Venkatappaiah St. Salipet, Tenali.

పై నెంబరు దావాలో 3 ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారా దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు ఇవ్వడమైనది. సదరు ఈ దావా సమన్లు ప్రకారం ది.15-5-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు పై నెంబరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయట మైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 15-5-2025

తాడిబోయిన శ్రీనివాసరావు,
వాది తరపు న్యాయవాది,
తెనాలి.
సెల్ : 98483 63744.

మహారాజశ్రీ 1వ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) తెనాలి కోర్టులో
ఓ.యస్. 476/2019

బిట్వీన్ :
తిరమలశెట్టి శ్రీనివాస్ ..... వాది
మరియు
1) నీలా నాగమణి (డైడ్)
2) మోటన జాన్‌పాల్ H/o లేటు నాగమణి
నివాసం : డోర్ నెం. 17-13-2/2, 25వ వార్డు, లూథరన్ చర్చి, పొన్నూరు
3) మోటన రాజేష్ S/o జాన్‌పాల్
నివాసం : డోర్ నెం. 17-13-2/2, 25వ వార్డు, లూథరన్ చర్చి, పొన్నూరు
4) మోటన రాకేష్ S/o జాన్‌పాల్
నివాసం : డోర్ నెం. 17-13-2/2, 25వ వార్డు, లూథరన్ చర్చి, పొన్నూరు
5) మోటన రమేష్ S/o జాన్‌పాల్
నివాసం : డోర్ నెం. 17-13-2/2, 25వ వార్డు, లూథరన్ చర్చి, పొన్నూరు.

పై నెంబరు దావాలో కోర్టువారు పంపిన నోటీసులను ప్రతివాదులు 2 నుండి 5 వారు తీసుకొనక బుద్ధిపూర్వకంగా తిప్పిపంపుచున్నందున, కోర్టువారు మీకు / ప్రతివాదులు 2 నుండి 5కు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున మీరు ది. 13-5-2025 ఉదయం 10-30 గం.లకు పై కోర్టునందు స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గానీ హాజరై సంజాయిషీ తెలుపవలెను. లేనియెడల పై దావా మీకు పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదాతేది : 13-5-2025

ఎ.పి.పుర్ణారెడ్డి
ఎస్.బి.నిఖిల్,
వాది తరపు అడ్వకేట్స్.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET
DISPUTE. No. 45 /2018

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd, Chilakaluripet Branch, Rep. By it's Assistant Division Manager, ...Disputant
And
Konuri Vijaya Lakshmi **& Others** ...Opponents

Notice to Opponents 1 TO 5

1.Konuri Vijaya Lakshmi, W/o. Sambasiva Rao, Aged about 44 years, Properties, R/o. D. No. 16-4-34/3, Salamgari Thota, Purushothapatnam, Chilakaluripeta,Guntur District. (Opponent-1)
2.Konuri Sambasiva Rao, S/o. China Hanumaiah, Aged about 55 years, Secondary Grade Teacher, MPP School(H.E), Edavalli, R/o. D.No. 16-4-34/3, Salamgari Thota, Purushothapatnam, Chilakaluripeta, Guntur District. (Opponent-2)
3.Singu Naga Malleswari, W/o. Sri Hari Rao, Aged about 50 years, Secondary Grade Teacher, MPP School, Lingamguntla, R/o D. No. 4-202, 5th lane, Pandaripuram, Chilakaluripeta, Guntur District. (Opponent-3)
4.Singu Amarnath, S/o. Madana Mohan Rao, Aged about 48 years, Secondary Grade Teacher, MPP School, Mydavolu, Yadlapadu Mandal, R/o D. No. 3-315, 8th lane, Pandaripuram, Chilakaluripeta, Guntur District. (Opponent-4)
5.Guntu Srinivasa Rao, S/o. Rama Murthy, Aged about 49 years, Secondary Grade Teacher, MPP School, Murikipudi, R/o D. No. 3-433, 8th lane, Pandaripuram, Chilakaluripeta, Guntur District. (Opponent-5)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 24-05-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Narasaraopet Palnadu District.On 24-05-2025 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date:24-05-2025

J.SRINIVASA REDDY.,
Advocate
NARASARAOPET

PROCLAMATION REQUIRING ATTENDANCE OF DEFENDANT
(Order 5, Rule 20 of the Code of Civil Procedure)
In the Court of Sh. Ajay Kumar Jain District Judge (Commercial Court)-03, Room No. 20, Block-1, South-East District, Saket Court Complex, New Delhi.

Case No.- CS(COMM) NO. 3883/2024

State Bank Of India .... Plaintiff
V/s
John Raju Devarai ....Defendant

To,
D1- John Raju Devarai
S/o Rangaia, R/o H.No. 110203/1/70, Plot No. 76, Machrela Mandal, Guntur Tenali, Guntur, Andhra Pradesh-522426

WHEREAS You are intentionally evading service of summons it is hereby notified that if you shall not defend the case on the **14.07.2025** the day fixed for the final disposal, it will be heard and determined ex-parte.

Given under my hand and the seal of the court, this **26.04.2025.**

Sd/-
District Judge (Commercial Court)-03
Saket Court Complex, New Delhi.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓ.యస్.నెం.986/2023 & ఐ.ఎ.నెం.454/2023

బిట్వీన్:
టంగుటూరి వెంకట సుబ్రమణ్యం ...వాది/పిటీషనరు
మరియు
మంగళగిరి సత్తెమ్మ వగైరాలు ... ప్రతివాదులు/రెస్పాండెంట్లు
టు,
డి-1: మంగళగిరి సత్తెమ్మ, భర్త.కొండయ్య,
డి-2: మంగళగిరి అప్పా రావు, తండ్రి.కొండయ్య,
డి-3: మంగళగిరి గణేశ్వర రావు,
తండ్రి.కొండయ్య,అందరి నివాస డోర్ నెం:9-9-96, పొత్తూరు వారి తోట, గుంటూరు సిటీ, గుంటూరు.

పై నెంబరు దావాలో మరియు ఐ.ఎ.నెం. 454/2023 పిటీషనులో 1 నుండి 3 ప్రతివాదులు/ రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు /నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు/ నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:08-05-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:08-05-2025

లక్కిశెట్టి ప్రసాద్,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్,
గుంటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్), తెనాలి కోర్టులో
ఐ.ఎ. 1945/2024 ఇన్ ఓ.యస్. 422/2023

బిట్వీన్ :
బాణావత్ దేవా నాయక్ .... పిటీషనర్
మరియు
నంబూరు సాంబశివరావు, తండ్రి : వెంకటేశ్వర్లు, నివాసం : డోర్ నెం. 3-62ఎ, కొల్లిపర గ్రామం మరియు మండలం, గుంటూరుజిల్లా ....రెస్పాండెంట్

పై నెంబరు ఐ.ఎ. 1945/2024 లో కోర్టువారు పంపిన నోటీసులను మీరు బుద్ధిపూర్వకంగా తీసుకొనక త్రిప్పి పంపుచున్నందున, కోర్టువారు మీకు/ రెస్పాండెంట్‌కు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున మీరు ది. 15-5-2025 ఉదయం 10-30 గం.లకు పై కోర్టునందు స్వయంగా గానీ, ప్లీడరు ద్వారా గానీ హాజరై సంజాయిషీ తెలుపవలెను. లేనియెడల ఐ.ఎ. 1945/2024ని మీకు పరోక్షంగా తీర్మానించబడును.

వాయిదాతేది : 15-5-2025

ఎ.పి.పుర్ణారెడ్డి
పిటీషనరు తరపు అడ్వకేటు.

Order 21 Rule 66 CPC Notice
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. 141/24 in O.S. 459/2021

బిట్వీన్ :
జాస్తి సామ్రాజ్యలక్ష్మి .... డిహెచ్ఆర్
వర్సెస్
యలవర్తి పూర్ణకుమారి అండ్ అదర్స్ ... జెడిఆర్స్
టు,
R1 : యలవర్తి పూర్ణకుమారి, W/o Late వెంకటకృష్ణ ప్రసాద్, దాసరి ఉషారాణి గారి ఇంట్లో, తాడిబోయిన శ్రీనివాసరావు అడ్వకేట్ గారి ఇంటి దగ్గర, నాజరుపేట, తెనాలి.
R2 : యలవర్తి లక్ష్మీసుధ, D/o Late వెంకటకృష్ణ ప్రసాద్, దాసరి ఉషారాణి గారి ఇంట్లో, తాడిబోయిన శ్రీనివాసరావు అడ్వకేట్ గారి ఇంటి దగ్గర, నాజరుపేట, తెనాలి.

పై నెంబరు డిహెచ్ఆర్ ఇ.పి.ని మీపైన ఇతరులపైన ఇ.పి. షెడ్యూలు ఆస్తిని వేలం వేయుట ద్వారా డిక్రీ బాకీ వసూలు కొరకు దాఖలు చేయగా అందు మీకు ఆర్డర్ 21 రూల్ 66 సిపిసి నోటీసు కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయములు పంపినను తీసుకోనందున మీకు నోటీసును ఈప్రకటన ద్వారా ఇవ్వవలసినదిగా ఆర్డరు వేస్తూ కోర్టువారు ది. 17-6-2025కి వాయిదా వేసినారు. సదరు తేదీన మీరు ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది : 17-6-2025

పి.తరుణ్‌కుమార్,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్, తెనాలి.

మహారాజశ్రీ సత్తెనపల్లి - ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 520/2022
ఓ.యస్.నెం. 352/17

బిట్వీన్ :
అడుసుమల్లి గోపయ్య .... పిటీషనర్/వాది
మరియు
అన్నం రమేష్ & మరియొకరు ..... రెస్పాండెంట్/ ప్రతివాదులు
టు : అన్నం రమేష్ తండ్రి వెంకటప్పయ్య, మోటారు మెకానిక్, నివాసము సత్తెనపల్లి పట్టణం & మండలం పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్

పై నెంబరు పిటీషన్ పై కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచూ యిబ్బందులు కలుగజేయు చున్నందున మీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తము ఈ దావాను తేది 25-6- 2025 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయం గం.10-30 గంటలకు పై కోర్టువారి ఎదట స్వయముగాగానీ, వకీలు ద్వారా గాని హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించె దరని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
వాయిదా: 25-6-2025
సత్తెనపల్లి,
తేది : -4-25. ఇట్లు

వి. పాపారావు, ఎం.ఎ. బి.ఎల్.
పిటీషనర్/వాది తరపు న్యాయవాది
సత్తెనపల్లి టౌన్ & మండలం పల్నాడు జిల్లా.
సెల్ : 9963035830

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి తెనాలి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 1900/2024
ఇన్ ఓ.యస్.నెం.581/2024

బిట్వీన్ :
శ్రీ పాలశెట్టి తేజ .... పిటీషనరు/వాది
ఎదిరి
కోట జయలక్ష్మి మాణిక్యం అండ్ 3 అదర్స్ .... రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు,
3వ రెస్పాండెటు- ప్రతివాది :
Kota Lakshmi Sairupini, D/o late Lakshmi Satyanarayana, aged 37 years, Hindu, H.No. 18-5-2, Gorre Venkatappaiah St. Salipet, Tenali.

పై నెంబరు దావాలోని ఐ.ఎ. నెం. 1900/2024 టెంపరరీ ఇంజక్షన్ పిటీషన్‌లో 3వ రెస్పాండెంటు- ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఐ.ఎ. నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా ఐ.ఎ. నోటీసులు ఇవ్వడమైనది. సదరు నోటీసుల ప్రకారం ది. 15-5-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు పై నెంబరు దావాలోని ఐ.ఎ. 1900/2024ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 15-5-2025

తాడిబోయిన శ్రీనివాసరావు,
పిటీషనరు/వాది తరపు న్యాయవాది,
తెనాలి. సెల్ : 98483 63744.

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE- CUM - SPECIAL MOBILE COURT AT VIZIANAGARAM (ANDHRA PRADESH)
E.P.35/2022 IN O.S.71/2019
(ON THE FILE OF 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE : GUNTURU)

Between:
B.Purnachandra Rao ......Plaintff/D.Hr
And:
U.Srikanth ....Defendant/J.Dr.

NOTICE

Address of the J.Dr.
U.Srikanth, S/o.Janakiramaiah, Hindu aged 48 years, Private Employee, R/o.Flat No.101, Lakshmi Priya Apartment, 4th Line, A.T.Agraharam, GUNTUR.

Please take notice that the above D.Hr filed the above petition for attach the schedule mentioned properties and to order for proclamation of sale under order 21 Rule 54 & 66 CPC and brought the schedule property for sale under Sec.64 of CPC, the Honourable Court posted the above matter for your appearance before the above Honourable Court on 14.5.2025 either personally or through an advocate duly authorized by you, if you fails to appear on **14.5.2025 at 10.30 AM** before the above Honourable Court, the matter will be decided in your absence as per the material available on record.

K.B.PARAMESWARA RAO
Advocate for the Decree Holder
VIZIANAGARAM
Cell : 9440738336

ప్రమాదాలు జరుగుతున్నా మారని ట్రాఫిక్ తీరు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. అడుగు పెట్టే సందులేకుండా రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. మాచర్ల పట్టణ జనాభా 60 వేల మందికాగా ప్రతిరోజూ వివిధ పనులమీద మాచర్ల చుట్టుపక్కల గ్రామాల నుండి 40 వేల మంది వరకు ప్రజలు వచ్చిపోతుంటారు. పట్టణంలోని వాహనాలతో పాటు నిత్యం మాచర్లకు అనేక వాహనాలు వచ్చి పోతుంటాయి. ఆక్రమణలతో రోడ్లు కుంచించుకుపోవడం, రోడ్లపైనే వాహనాలు నిలపాల్సి రావడంతో వాహనదార్లతోపాటు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతా



ప్రధాన సెంటర్లో రోడ్డుపక్కనే నిలిచివున్న వాహనాలు

ల్లో నడవటానికి కూడా ఇబ్బందిపడాల్సి వస్తోంది. చిరువ్యా పారులు, వాహనాలు, జనం అందరూ రోడ్లపైనే ఉంటున్నారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. పాఠశాలలు ప్రారంభం, ముగిసే సమయాల్లో అయితే మార్కెట్ సెంటర్, బంగారపు కొట్లు బజారు, పాత బజార్లో ట్రాఫిక్ స్తంభిస్తుంది. అంబేద్కర్ సెంటర్ మూలమలుపు వద్ద గతంలో అనేక ప్రమాదాలు జరిగాయి. చిరువ్యాపారులపై లారీ దూసుకుపోతం, పాల పాకెట్లు విక్రయించే పిల్లాడు ఒకరు ప్రమాదంలో మరిణించినా అక్కడ పరిస్థితుల్లో మార్పు లేదు. రామాటాకీస్ లైన్, మార్కెట్ సెంటర్, చర్చి బజార్లో ఇటు నుండి అటువైపుకు వెళ్లాలంటే సర్కస్ ఫీట్లు తప్పడం లేదు. వాహన రాకపోకలు, నిలుపుదల నేపథ్యంలో పలుమార్లు గొడవలూ జరిగాయి. రోడ్లపై ఎలా వ్యవహరించాలి? ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వంటి విషయాలపై అప్పుడప్పుడు పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నా పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు. దీనిపై పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవడతో పాటు ఆక్రమణలపైనా మున్సిపాలిటీ, ఆర్అండ్‌బి దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.



మరోసారి నిరాశ పరిచిన మోడీ : కాంగ్రెస్

ప్రజాశక్తి - మాచర్ల

రాష్ట్రానికి పెద్ద ఎత్తున వరాలు కురిపిస్తారని ఎదురు చూసిన రాష్ట్ర ప్రజలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరోసారి నిరాశ పరిచారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అమరావతి పున:నిర్మాణ పనుల ప్రారంభోత్సవాలకు వచ్చిన ప్రధాన నరేంద్రమోడి విభజన సమయంలో ఇచ్చిన హామీలు గురించి ఏమీ మాట్లాడలేదన్నారు. ప్రత్యేక హోదా గురించి ముఖ్యమంత్రి అడగలేదు, ప్రధానమంత్రి చెప్పలేదని, హోదా విషయం పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. పార్లమెంటులో బిజెపికి తగినంత మెజార్టీ లేదని, ఉంటే అసలు మన రాష్ట్రం వైపు కూడా మోడీ చూసేవారు కాదని అన్నారు. ఈ అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వినియోగించుకొని రాష్ట్రానికి తగిన విధంగా నిధులు రాబట్టలేకపోతున్నారని విమర్శించారు. ఎప్పటికైనా విభజన హామీలు అములు చేసేది కాంగ్రెస్ పార్టీనేనని, ప్రజలు పార్టీకి మద్దతు నిలవాలని కోరారు. సమావేశంలో జి.పుల్లారెడ్డి, వి.నాగరాజు, కె.కోటేశ్వరరావు, షేక్ బాబు, నాజర్‌వలి పాల్గొన్నారు.



రిపోర్టు, డేటా పేరుతో పాఠశాలలపై పెడుతున్న ఒత్తిడిని తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రభుత్వం నుండి తమకు ఆర్థిక పరమైన సహకారం లేకున్నా వేసవి సెలవుల్లో కూడా విద్యాశాఖాధికారులు రకరకాల రిపోర్టుల పేరుతో తమను ఒత్తిడికి, మానసిక వేదనకు గురి చేస్తున్నారని పెదకూరపాడు నియోజకవర్గ ప్రైవేట్ మేనేజ్మెంట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నోముల కోటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఎంఇఒ ప్రసాదరావుకు శుక్రవారంవినతి పత్రం ఇచ్చారు. గత విద్యా సంవత్సరం అనుభవాలతో వచ్చే విద్యాసంవత్సరానికి సన్నద్ధమవుతూ, ఉపాధ్యాయులను, విద్యార్థులు, పాఠశాల అవసరాలను సమకూర్చుకొనే ఈ సందర్భంలో వార్షిక అడ్మిషన్ రిపోర్ట్, ఫారం-1లు తక్షణమే సబ్మిట్ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదనకు గురయ్యారు. దీనికి తమకు కొంత సమయం కావాలని కోరారు. కార్యక్రమంలో శ్రీకాకతీయ ప్రిన్సిపల్ లలితబాబు, సెయింట్ ఆన్స్ హెచ్ఎం వేళాంగిని జ్యోతి, వివేకానంద విద్యాసంస్థల ప్రిన్సిపల్ శిరీష , చైతన్య, పాటిబండ్ల స్కూల్స్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించండి

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని ప్రధానరోడ్డుకు ఇరువైపుల డివైడర్లపై, రోడ్లు జంక్షన్ పాయింట్ల వద్ద అనధికారకంగా ఏర్పాటు చేసిన పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలను సంబంధిత వ్యక్తులు వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు శుక్రవారం కోరారు. పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయని, ప్రజా భద్రత, పబ్లిక్ ట్రాఫిక్, వాహన రద్దీ దృష్ట్యా వాటిని ఏర్పాటు చేసిన వారే స్వయంగా తొలగించాలని కోరారు. లేకుంటే తామే తొలగింపజేస్తామన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య కోసం దరఖాస్తు చేసుకోండి : డిఇఒ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



పల్నాడు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్ల కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిబిఎస్, ఐసిసి, హెబి సిలబస్ పాఠశాలలకు దరఖాస్తు చేసుకునేవారు ఏప్రిల్ 2, 2019 మార్చి 31, 2020 మధ్య జన్మించిన 5 ఏళ్ల పిల్లలు అయి ఉండాలని, స్టేట్ సిలబస్ పాఠశాలలకు దరఖాస్తు చేసుకునేవారు జూన్ 2, 2019 మే 31, 2020 మధ్య జన్మించిన వారై ఉండాలని పేర్కొన్నారు. మే 2 నుంచి 19 వరకు సిఎస్.సి ap.government.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వారు ఫీజులేమీ చెల్లించకుండానే ఆయా పాఠశాలల్లో చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలు, వివిధ సామాజిక తరగతుల వారిని ఆయా రిజర్వేషన్ల ప్రాతిపదికన ఎంపిక చేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గాలివానకు కూలిన చెట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో శుక్రవారం ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. బలమైన గాలుల వల్ల పలు గ్రామాల్లో చెట్లు పడి పోయాయి. కొన్నిచోట్ల చెట్లు కొమ్మలు విరిగి పోవడం వలన వాహనాల రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. రొంపిచర్ల బిసి కాలనీలో ఒక ఇంటి ముందు చెట్టు కొమ్ములు విరిగి అక్కడ ఉన్న ఆటోపై పడి ఆటో పూర్తిగా దెబ్బతింది. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కళ్లాల్లో ఆరబోసిన మిర్చి, మొక్కజొన్న విత్తనాలు వానకు తడవకుండా రైతులు టార్పాలిన్ పరదాలు కప్పారు. కోతకు వచ్చిన దాళ్వా వరి ఈ వానతో దెబ్బ తింటుందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు ఎండల వేళ్ల చల్లదనంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు.



ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత రామిరెడ్డికి ఘన నివాళులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, మాజీ ఎమ్మెల్సీ దాచూరి రామిరెడ్డి తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నివాళులర్పించారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల హక్కుల కోసం, సమస్యలు పరిష్కారం కోసం రామిరెడ్డి నిరంతరం శ్రమించారన్నారు. ఆయన చనిపోతూ తనకున్న స్థలాన్ని విక్రయించగా వచ్చిన రూ.ఐదు లక్షలను సంఘానికి ఇవ్వడం గొప్ప విషయమన్నారు. సమయ పాలన పాటించాలని, హక్కులు ఎంత ముఖ్యమో బాధ్యతలు కూడా తెలుసుకొని పనిచేయాలని రామిరెడ్డి ఎప్పుడూ చెప్పేవారని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతమైతేనే ఉపాధ్యాయులుగా సేవలందించిన వారమవుతామని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎస్‌కెఎమ్‌డి యాసిన్, టి.సుధాకర్, హరిప్రసాద్, బి.పాపయ్య, ఎల్.రాము పాల్గొన్నారు.





నూతన న్యాయమూర్తిని సత్కరిస్తున్న న్యాయవాదులు

సత్తెనపల్లి రెండవ అదనపు సివిల్ జడ్జిగా సుజన్ కుమార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ ఆవరణలో ఉన్న రెండవ అదనపు సివిల్ జడ్జి న్యాయస్థానంలో రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో అనంతపురంలో జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఆయన్ను సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు కలిసి సత్కరించారు.



విత్తన దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న అధికారులు (ఫైల్)

నకిలీ, లూజ్ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి మురళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులకు నకిలీ, లూజ్, గుర్తింపు పొందని పత్తి విత్తనాలను ఎట్టి పరిస్థితులలో అమ్మొద్దని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి హెచ్చరించారు. శుక్రవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ విత్తన దుకాణాల్లో ఇటీవల తనిఖీలు చేశామని చెప్పారు. కలుపు మందును తట్టుకొనే (హెచ్‌టి ప్రత్తి విత్తనాలు) ప్రత్తి విత్తనాలు నిల్వలకు, అమ్మకాలకు అనుమతి లేదన్నారు. నిషేధిత ప్రత్తి విత్తనాలు నిల్వలు కలిగి ఉన్నా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గుర్తింపు పొందిన డీలర్ వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని, గుర్తింపు లేని మధ్యవర్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దని రైతులకు సూచించారు. విత్తనాలు కొనుగోలు సందర్భంలో రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, పంట కాలం పూర్తయ్యే వరకు బిల్లులతోపాటు ఖాళీ సంచులను జాగ్రత్తగా దగ్గర పెట్టుకోవాలని కోరారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు నకిలీ విత్తనాలను ప్యాకెట్లలో కాకుండా లూజ్ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్టు తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

నల్లమడ ఆధునీకరణ పనులు ప్రారంభించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

నల్లమడ ఆధునీకరణకు, గుంటూరు చానల్ పొడిగింపుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. రామారావు బుధవారం పెదనందిపాడు లోని నల్లమడ వాగుని పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. ఎంతో కాలంగా ఆధునికరణ పనులు చేపట్టాలని పెదనందిపాడు ప్రాంత రైతులు కోరుతున్నా రన్నారు. నల్లమడ వాగులో తుమ్మ చెట్లు, ముళ్ళ కంప, పిచ్చి చెట్లు పెరిగి నీటి ప్రవాహానికి తీవ్ర ఆటంకంగా ఉందన్నారు.అడవిని తలపిస్తుందన్నారు.వర్షాకాలం లో నీటి ప్రవాహం పెరిగి వాగు కట్టలు తెగిపోయి రైతుల పొలాలపై పడి పంట ముంపుకు గురౌతుందని అన్నారు.దాని వలన రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు.పొలాలలో మురుగునీటి సమస్యని కూడా పరిష్కరించాలని కోరారు. వెంటనే నల్లమడ వాగు ఆధునీకరణ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. గుంటూరు చానల్ పొడిగింపు లో భాగంగా నిధులు కేటాయించి రైతుల నుండి భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని కోరారు.గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగింపు పూర్తయితే 4 మండలాలకు చెందిన సుమారు 50 వేల యకరాలకు సాగునిరు, 60 గ్రామాలకు త్రాగునీరు లభిస్తుందని అన్నారు.ఈ ప్రాంతం లో త్రాగునీటి కి, సాగునీటి కి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 60 సంవత్సరాల పైగా ఈ సమస్య మీద పెదనందిపాడు ప్రాంత ప్రజలు ఎన్నో సార్లు నిరాహారదీక్షలు, రాస్తారోకోలు, పాదయాత్రలు, సదస్సులు నిర్వహించారన్నారు. ముఖ్యమంత్రులను, మంత్రులను, ఉన్నత అధికారులను పలుమార్లు కలసి వినతిపత్రలు అందించి గుంటూరు చానల్ పొడిగింపు అవుసరాన్ని వన్నవించుకోవడం జరిగిందన్నారు. పెదనందిపాడు, పర్చూరు పర్యటనలో గత, ప్రస్తుత ముఖ్యమంత్రిలు రైతులకు పలుమార్లు హామీలిచ్చారని, అయినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని చెప్పారు.ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను తీర్చేందుకు, తమ హామీలను నెరవేర్చుకునేందుకు వెంటనే గుంటూరు చానల్ పొడిగింపు కు, అలాగే నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని రామారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఎం కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, దేవరకొండ శ్రీనివాసరావు, ముద్దన వెంకటేశ్వర్లు, పఠాన్ సలీం, నల్లమోతు రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



నల్లమడల వాగును పరిశీలిస్తున్న పాశం రామారావు తదితరులు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జవహర్‌లాల్

ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం..

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్ ద్వారం వద్ద ఎయిమ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మంచినీటి చలివేంద్రాన్ని యూనియన్ గౌరవాధ్యక్షులు వివి జవహర్లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. యూనియన్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు షేక్ కాజా, ప్రధాన కార్యదర్శి ఎం వి సుబ్బారావు, కోశాధికారి బి కోటేశ్వరరావు, యూనియన్ సభ్యులు జి దేవయ్య, సాదిక్, మౌలా సాహెబ్, రషీద్, వలి, షన్ను తదితరులు పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న సీపీఎం, సీఐటీయు నాయకులు

సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

కార్మికులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కొరకు పోరాడాలని సీఐటియు మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు చెప్పారు. మేడే సందర్భంగా పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో సి.ఐ.టి.యు జండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడారు. ఈ నెల 20 వ తేదీ న జరిగే కార్మికుల దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పెదనందిపాడు మండలం లోని పాలపర్రు, పెదనందిపాడు, వరగాని గ్రామాలలో సీపీఎం, సీఐటీయు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయు నాయకులు జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, ముద్దన వెంకటేశ్వర్లు, ఫణిదపు భువనేశ్వరి, మర్రి లక్ష్మి, పఠాన్ సలీం, అన్నలదాసు ఆశీర్వాదం, దేవరకొండ శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర, రాము మేస్త్రి, ఆకుల వెంకటేష్ మేస్త్రి, సుబ్బారావు మేస్త్రి, వెంకటేశ్వర్లు మేస్త్రి, గారపాటి రమేష్, గేరా మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - పెదకాకాని

ఈనెల 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు నాయకులు కోరారు. శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో కార్మిక కర్షక జనరల్ బాడీ సమావేశం బి.బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక చట్టాల్లో మార్పు చేసి నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చిందని అవి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా ఉన్నాయని కష్టపడి ఉత్పత్తి సఅష్టించే కార్మికులకు ఉద్యోగులకు పేదలకు పెద్ద ఎత్తున నష్టం జరిగే విధంగా చట్టాల్లో మార్పు చేశారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ ఎన్ ఎల్, రైల్వే, ఓడరేవులు, పోర్టులు ప్రైవేటీకరణ చేశారని, విశాఖ ఉక్కు లాంటి సంస్థలని ప్రైవేట్ వారికి అప్ప చెప్పేదానికి ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మే 20వ తేదీన కార్మిక కర్షక ప్రజాసంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజా రమేష్ కౌవులు రైతు సంఘం నాయకులు సంకురి నీలాంబరం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉల్లంగుల శివయ్య కెవిపిఎస్ నాయకులు బి.సాంబయ్య ఆర్.వెంకటేశ్వర్లు, ఎ.నాగేశ్వరావు వెంకటరమణా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయు నాయకులు



విద్యార్థులు లక్ష్యం ఏర్పరుచుకోవాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

విద్యార్థినీ విద్యార్థులు లక్ష్యం ఏర్పరచుకొని ముందుకు సాగాలని, అప్పుడే విజయం వారి సొంతమవుతుందని విద్యార్థి వికాసవాహిని సభ్యులు వి.కేశవరావు చెప్పారు. శుక్రవారం తాడేపల్లి బైపాస్ రోడ్డులోని అమరావతి ఐకాన్‌లో మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం, అమరావతి ఐకాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణితంలో మెలుకువలు మరియు డాన్స్ శిక్షణలో పాల్గన్న విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని న్యూస్ పేపర్లు చదవటంతో విజ్ఞానం మరింత పొంద వచ్చని సూచించారు. ఎంపీఎంసీ బాలోత్సవం కోశాధికారి జి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ చరిత్రకు సంబంధించిన పుస్తక పఠనం ద్వారా మరిన్ని విషయాలు తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమరావతి ఐకాన్ నిర్వాహకులు వై.సుబ్బారావు, ఎం.సుకుమార్ రెడ్డి, గణితం మాస్టర్ లెనిన్ బాబు, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ గ్రంథలయంలో కొనసాగుతున్న వేసవి శిబిరం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో ఏప్రిల్ 28వ తేదీ నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతుంది. శుక్రవారం షేక్.ఖయ్యూమ్ పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీషు క్లాసు, కథ చెప్పటం గురించి నేర్పించారు. లావణ్య పర్సనాలిటీ డెవలప్‌మెంట్ గురించి వివరించారు. వేదకృష్ణ రాజధానుల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంధాలయాధికారి ఎన్.వెంకటేశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



వేసవి శిబిరంలో పాల్గన్న విద్యార్థులు

5న పాలపర్రులో మృత వీరుల స్మారక సభ

ప్రజాశక్తి - పెదనందిపాడు



మే 5 వ తేదీ ఉదయం 9 గం.లకు పెదనందిపాడు మండలం పాలపర్రు గ్రామంలో పాత బాపట్ల తాలూకా మఅత వీరుల స్మారక సభ జరుగుతుందని సీపీఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూమికోసం, భుక్తికోసం పీడిత ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటంలో అసువులు బాసిన మృత వీరులకు ప్రతి సంవత్సరం పాలపర్రులో స్మారక సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మృత వీరులలో పాలపర్రుకు చెందిన ఎనిమిది మంది యువకులున్నారు. మిగిలిన 6గురు పాత బాపట్ల తాలూకా లోని బల్లుకానుడివారి పాలెం, కనగాల, వేటపాలెం, పందిళ్ళపల్లి, మాచవరం, బాపట్ల గ్రామాలకు చెందిన యువకులు ఉన్నారని తెలిపారు. ఆనాటి ప్రభుత్వ పోలీసు కాల్పులలో పాలపర్రుకు చెందిన 8 మంది, పాతబాపట్ల తాలూకాలోని ఆరుగురు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారు. వారిని స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం పాలపర్రులో మే నెలలో మృతవీరుల స్మారక సభ సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని రమేష్ బాబు తెలిపారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు









సుందరయ్య నగర్‌లో జరిగిన మేడే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజలు, సభలో మాట్లాడుతున్న సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా తాడేపల్లి సుందరయ్య నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక బత్తుల రాజు భవన్లో జరిగిన సాంస్కఅతిక కార్యక్రమాలు అలరించాయి. రెండు గంటల పాటు వందలాది మందిని కట్టిపడేశాయి. నాగులమ్మ... నాగులమ్మ... పలుగురాళ్ల... ఎర్రజెండా... ఎర్రజెండా ఎన్నియాలో పాటలకు నుత్య రూపకాలు స్థానిక ప్రగతి బాలవిద్యాలయం బాలబాలికలతో పాటు మహిళలు అదుర్స్ అనిపించారు. మహిళలు ప్రదర్శించిన కోలాట ప్రదర్శనలు కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచాయి. సిహెచ్ నవ్య, మనస్విని, శ్రీ సుధా, లిఖిత, భరతనాట్యం, క్లాసికల్, సెమి క్లాసికల్ నృత్య రూప కాలు అద్భుతంగా ప్రదర్శించారు. ఆరు సంవత్సరాల వయస్సు గల చందన శ్రీ పాప ప్రదర్శించిన కూచిపూడి నిత్యం అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలు రాస్తుందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి కఅష్ణయ్య, ప్రజాశక్తి బుక్ హౌస్ ఎడిటర్ ఎస్ వెంకట్రావు, నాయకులు ఆర్వి రాఘవయ్య, సిహెచ్ భుజంగరావు, బి.శేఖర్, రవీంద్ర, శివ, ఎస్.గిరిజ, కె. గడ్డన్న, ఎస్.కె బాషా, బి.రామారావు, ఎల్.సత్యం, పి.రామచందర్ రావు రావు, జ్యోతి, భ్రమరాంబ, అంజలి, శ్రీలక్ష్మి, ఇ. అరుణ, చందు తదితరులు పాల్గొన్నారు.

కులగణనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించటం హర్షనీయం

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎం.రాధాకృష్ణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జనగణ మన పాడే ప్రతి ఒక్కరూ కులగణనను సమర్థించడం ద్వారా రాహుల్ గాంధీ ఆలోచనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం హర్షణీయ మని చిలకలూరి పేట నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం. రాధాకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన కులగణన సూచ నను కేంద్ర ప్రభుత్వం ఇంత కాలం పాటు అడ్డు కోవడం అసమంజసమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం కుల గణన ద్వారా ఏర్పాటు అయ్యే సమసమాజ స్థాపనకు మోకాలడ్డు పెట్టడంతో కాంగ్రెస్ పార్టీ తన ఆలోచన విధానానికి రూపునిస్తూ మొట్ట మొదట కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన చేపట్టడానికి శ్రీకారం చుట్టిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కులగణనను విజయ వంతంగా పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వంతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. సామాజిక అంతరాలు తొలగించి సత్ఫ లితాలు సాధించే అవకాశం మెండుగా ఉండడంతో కేంద్ర ప్రభుత్వం కూడా ఆలస్యంగానైన కులగణనను చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచ న నేడు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థితికి చేరుకోవడం శుభ పరిణామమన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమాలు



వినుకొండలోని కార్యక్రమంలో సిడిపిఓ, కిశోర బాలికలు

ప్రజాశక్తి - వినుకొండ

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఏం. అనురాధ ఆధ్వర్యంలో మే 25 నుండి జూన్ 10వ తారీఖు వరకు సమ్మర్ స్పెషల్ అవగాహన క్యాంపులు కిశోర వికాసం జరుగుతాయని తెలిపారు. ఆమె మాట్లాడుతూ బాలికలు ఒకరి నొకరు పరిచయం చేసుకొని లక్ష్యాలను నిర్ధారించుకునేందుకు విటమరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో కిషోర్ వికాసం ప్రోగ్రాం నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం 11 నుండి 18 సంవత్సరాల వయసు ఉన్న బాలికలకు ఆరోగ్యం, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ వేసవి సెలవుల్లో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కిషోరి వికాసం పేరిట అవగాహన శిబిరాలను ప్రారంభించారన్నారు. సిడిపిఓ అనురాధ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.నాగరాజుకుమారి మాట్లాడుతూ విజ్ఞానం, వివేకంతో కూడిన కార్యక్రమాలు, విద్యా, క్రీడలు, చట్టాలపై అవగాహన, ఆడపిల్లలకి అవసరమైన యోగ వ్యాయామం బాల్యవివాహాలపై కిశోర వికాసంలో అవగాహన కల్పిస్తారని తెలిపారు. కార్య క్రమంలో ఎస్.కె బేగం అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలో కిశోర వికాసం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కిశోర వికాసం పేరిటా బాలికల కోసం చేపట్టిన వేసవి శిక్షణ కార్యక్రమం శుక్రవారం కొండవీడు గ్రామంలోని వేర్వేరు పాఠశాలల్లో జరిగాయి. ఈ సందర్భంగా సొలస, వంకాయల పాడు సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.జోజమ్మ మాట్లాడుతూ ఈనెల 2 నుంచి జూన్ 10వ తేదీ వరకు బాలకల సామర్థ్యాల పెంపులో భాగంగా పలు అంశాలపై అవగాహన కల్పించ నున్నట్లు వెల్లడించారు. మొదటి రోజున కిశోరి బాలికల పరి చయ కార్యక్రమం కొనసాగిందన్నారు. కొండవీడు యూపీ, ఎంపీపీఎస్ పాఠశాలల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలికలు, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

యథేచ్ఛగా తాగునీటి వ్యాపారం

అనుమతులు లేని ఆర్ఓ ప్లాంట్లు... నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు

మున్సిపాలిటీ ఆదాయానికి గండి.. పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం



నీటి శుద్ధి కేంద్రం



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వాటర్ క్యాన్‌లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

తాగునీటి వ్యాపారం పట్టణం, మండలాల స్థాయిలో జోరుగా సాగుతోంది. ఎటువంటి అనుమతులు లేకుండానే కొన్ని ప్లాంట్లు నడుస్తున్నాయి. అయినా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే అదనుగా కొందరు ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని పెద్ద ఎత్తున వ్యాపారం జరుపుతున్నారు. అన్ని కాలాల్లో జరిగే శుభ కార్యాలకు, ఇతర కార్యక్రమాలలో ప్రధానంగా తాగునీటి వ్యాపారం ఎక్కువగా జరుగుతూ ఉంటుంది. నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి వ్యవహరిస్తున్నా ఇటు మున్సిపల్ అధికారులుగానీ, అటు పంచాయతీ అధికారులు గానీ పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో శుభ కార్యాలకు నీరు అవసరమైతే మున్సిపాలిటీకి ట్రాక్టర్ నీటి కోసం రూ. 400 నుంచి 500ల వరకు చలనా కట్టేవారు. రాను రాను ఆర్ఓ (రివర్స్ ఆస్మాసిస్) వాటర్ ప్లాంట్‌లు వీధికి ఒకటి రావటతో ప్రజలు మున్సిపాలిటీ ట్రాక్టర్లు పూర్తిగా మర్చిపోయారు. దీంతో మున్సిపాలిటీ కొచ్చే కొద్దిపాటి ఆదాయానికి పూర్తిగా గండిపడింది. దానికి తోడు మున్సిపాలిటీ వారు పైపుల ద్వారా విడుదల చేసి నీటిలో మురుగు నీరు కలసి కలుషిత నీరు వస్తున్న పట్టించుకోక పోవటంతో ప్రజలు చిన్నగా ఈ మిన రల్ వాటర్ వాడకానికి అల వాటు పడ్డారు దీనిని అలుసుగా తీసుకుని ఎక్కడపడితే అక్కడ వీధికొకటి చొప్పున మినరల్ ప్రత్యక్షమయ్యాయి. రూ.2ల క్యాను ప్రస్తుతం రూ 10లకు పెంచి అమ్ముతున్నారు....పల్లె, పట్టణం అనే తేడా లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్లు వందల్లో నడుస్తున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్లాంట్ల నిర్వాహకులు కొంత మంది జోరుగా నీటి వ్యాపారం సాగిస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలు తాగునీటి పథకాలున్నా పూర్తి స్థాయిలో తాగు నీరు అందించలేని దుస్థితి ఏర్పడింది. ఒక్కో ప్లాంటు నుంచి రోజుకు సుమారు 100 క్యాన్ల వరకు విక్రయాలు జరుగుతుండగా అనధికారికంగా రోజుకు లక్షల లీటర్ల నీటి వ్యాపారం జరుగుతోంది. ఒక్కో కుటుంబం నెలకు రూ.300 నుంచి రూ.400 వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోంది.

నిబంధనలకు నీళ్లు...

నీటిలో స్వచ్ఛతను కొలిచేందుకు టిడిఎస్‌ను ప్రామాణికంగా తీసుకుంటారు. నీటిలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, సోడియం, బైకార్బొనేట్స్, క్లో రైడ్స్, సల్ఫేట్స్ కరిగి ఉంటాయి. టిడిఎస్ పిపిఎం స్థాయి 1000 దాటితే ఆ నీరు విషతుల్యం అవుతుంది. ఈ నీరు తాగితే మూత్ర పిండాలు, జీర్ణవ్యవస్థ దెబ్బ తింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మున్సిపాలిటి పరిధిలో ఏర్పాటైన నీటి శుద్ధి కేంద్రాల నుంచి నమూనాలు సేకరించి, నాణ్యతా ప్రమాణాలను అధికారులు పర్యవేక్షించాల్సి ఉంది. ప్రతి ప్లాంటు బ్యూరో ఆఫ్ ఇండి యా స్టాండర్డ్ (బిఐఎస్) ప్రమాణాలు పాటించాలి. ఎస్ఎస్ఐ, ఐఎస్ఐ రిజిస్టే షన్లతో పాటు కాలుష్య నియంత్రణ, ట్రేడ్ మార్క్, రిజిస్ట్రేషన్ వంటి 14 మార్గదర్శకాలను పాటించాల్సి ఉండగా అధికారులు పట్టించుకోవడం లేదు. తాగునీటి పేరుతో మోసం చేస్తున్న ప్రైవేటు జల కేంద్రాలను అధికారులు ఎప్పటి కప్పుడు తనిఖీ చేయాల్సి ఉన్నా ఎక్కడా ఆ జాడే కనిపించదు. పంచాయతీ పరిధిలో పిహెచ్సి వైద్యులు, ఆహార అధికారి, ఎంపిడిఓలు తనిఖీలు చేయాల్సి ఉంది. పట్టణాల్లో ఆర్‌డబ్ల్యుఎస్, టాస్క్ ఫోర్స్ అధికారులు పరిశీలించాలి. అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రైవేటు వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ లక్షలో అమ్మకాలు సాగిస్తున్నారు. ఎక్కడా నిబంధనలు పాటించడం లేదు. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో తాగు నీటి వ్యాపారం జోరుగా సాగుతోంది.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ

పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్, చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



కోడెల విగ్రహావిష్కరణలో ఇన్‌చార్జి మంత్రి, ఎమ్మెల్యేలు, తదితరులు



నరసరావుపేటలోని టిడిపి జిల్లాకార్యాలయంలో...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు ప్రాంతంలోనే కాకుండా రాష్ట్ర రాజకీయాలలో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దివంగత డాక్టర్ కోడెల శివప్రసాదరావు చేసిన అభివృద్ధి చిర స్థాయిగా ఉంటుందని పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. నరసరావుపేట పట్టణ సమీపంలో లింగంగుంట్ల గ్రామ పరిధిలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు 200 పడకల ప్రభుత్వ ఏరియా వైద్య శాల ప్రాంగణంలో శుక్రవారం డాక్టర్ కోడెల శివ ప్రసాద రావు 77వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని మంత్రి రవి కుమార్, ఎంపి లావు శ్రీకష్ణ దేవ రాయలు ఆవిష్కరించారు. హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పిలుపుతో రూపాయి డాక్టర్‌గా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ వైద్య రంగం నుండి రాజకీయ అరంగేట్రం చేసిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో చేపట్టిన అన్ని పదవు లకు వన్నె తెచ్చారని అన్నారు. చీఫ్ విప్ జీవి ఆంజ నేయులు, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, ఎమ్మెల్యేలు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లాతో పాటు రాష్ట్ర రాజకీయాలలో పరిచయం అక్కర్లేని పేరు డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో తన కంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి కోడెల అని కొనియాడారు. అమరావతి పున:నిర్మాణం రోజే కోడెల విగ్రహావిష్కరణ కావడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, రాష్ట్ర టిడిపి ఎస్.టి సెల్ అధ్యక్షులు ధారూ నాయక్, నాయకులు షేక్ కరీ ముల్లా, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, పాల్గొన్నారు.

నరసరావుపేటలోని టిడిపి జిల్లాకార్యాలయంలో, నరసరావుపేట నియోజకవర్గ కార్యాలయంలో కోడెల శివప్రసాదరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేకు కట్ చేసి పంచి పెట్టారు.

ట్రాఫిక్ మళ్లింపు - వాహనదారుల ఇక్కట్లు

ప్రజాశక్తి- తాడేపల్లి

రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయటానికి ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి వస్తున్న సందర్భంగా తాడేపల్లిలో పోలీసులు ట్రాఫిక్ మళ్లించారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. మంగళగిరి వైపు నుండి వచ్చే అన్ని రకాల వాహనాలను తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద నుండి తాడేపల్లి పట్టణంలో గుండా విజయవాడ వెళ్లేందుకు బైపాస్ రోడ్డు వైపు మళ్లించారు. విజయవాడ నుండి ప్రకాశం బ్యారేజీ మీదుగా కేవలం ద్విచక్ర వాహనాలను మాత్రమే మంగళగిరి, తాడేపల్లి, అమరావతి వైపు అనుమతించారు. బ్యారేజిని పూర్తిగా పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. మంగళగిరి నుండి విజయవాడ వెళ్లే పాత జాతీయ రహదారిపై తాడేపల్లి వద్ద రాకపోకలుకు అనుమతి ఇవ్వక పోవడంతో వాహనదారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ట్రాఫిక్‌ను తాడేపల్లి ఊర్లోకి మళ్లించడంతో రైల్వే గేట్ వద్ద తీవ్ర ట్రాఫిక్ నెలకొని ఉంది. ఒక దశలో రైల్వే బ్రిడ్జి కింద నుండి వాహనాలు పెద్ద సంఖ్యలో వెళుతుంటావ్ వాహ నాదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. అత్యవసర పనుల మీద విజయవాడ నగరం వెళ్లే అనేకమంది తమ అసంతఅప్తి వ్యక్తం చేశారు.

ప్రజాధనం దుర్వినియోగం

ఒకపక్క రాష్ట్రం ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుందని ప్రభుత్వం చెబుతున్న మరోపక్క శుక్రవారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభకు ప్రజాధనం పెద్ద ఎత్తున దుర్వినియోగం అయింది అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాడేపల్లి పట్టణంలో డ్వాక్రా మహిళలను తరలించటానికి 20 ఆర్టీసీ బస్సులను వివిధ ప్రాంతాల్లో నిలుపుదల చేశారు. గురువారం రాత్రికి వారికి నిర్దేశించిన ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సులను నిలుపుదల చేశారు. విశాఖ, పశ్చిమ, తూర్పుగోదావరి, నెల్లూరు, ఒంగోలు జిల్లాల పరిధిలోని ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులను తాడేపల్లి, మంగళగిరి ప్రాంతాలకు తరలించారు. గుంటూరు, కృష్ణాజిల్లా లకు సంబంధించి ఆర్టీసీ డిపో బస్సులను పైన పేర్కొన్న జిల్లాలకు పంపించారు. దీనివల్ల లక్షలాది రూపాయలు (డీజిల్ కోసం) ఖర్చవుతుందని ఆర్టీసీ డ్రైవర్లు ప్రజాశక్తి ముందు వాపోయారు. ఏ జిల్లా బస్సులు ఆ జిల్లాలోని వినియోగించి నట్లయితే ఆయిల్ ఖర్చు తగ్గి, తమకు ట్రావెలింగ్ వారం తగ్గుతుందని చెబుతున్నారు. విశాఖ లాంటి దూర జిల్లాల నుండి వచ్చిన తాము ఇక్కడనుండి ప్రజలను బహిరంగ సభ జరిగే ప్రాంతం తీసుకెళ్లి, మరల వారి వారి ఇళ్ల సమీపంలో అధికారులను నిర్దేశించిన పాయింట్లు దించి, మరల తాము 400 కిలోమీటర్లు దూరం వెళ్లవలసిన రావటంతో లక్షలాది రూపాయల ప్రజాధనం దుర్విని యోగం అయ్యే మాట వాస్తవమేనని వారిలో వారు మాట్లాడుకుం టున్నారు. అయితే మధ్యాహ్నం ఒంటిగంట సమయాన్ని కూడా తాడేపల్లిలో కొన్ని బస్సులు ఖాళీగానే దర్శనం ఇచ్చాయి. డ్వాక్రా మహిళలు మీటింగ్కు రాకపోతే లోన్లు రావని బెదిరించి మరి మీటింగ్ తీసుకెళ్లినట్లు చెబుతున్నారు.





తాడేపల్లి సాయిబాబా గుడి వద్ద నిలిపిన ఆర్టీసీ మరియు స్కూల్ బస్సులు, ట్రాఫిక్ మళ్లింపుతో బోసిపోయిన ప్రకాశం బ్యారేజ్



మాట్లాడుతున్న పాశం వెంకటేష్

వేసవి సెలవులను హరిస్తున్న బ్రిడ్జి కోర్సులు

ప్రజాశక్తి - తెనాలిరూరల్

వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు చేపట్టాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్ అన్నారు. స్థానిక గాంధీనగర్ ఎఐఎస్ఎఫ్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో కూడా విద్యాసంస్థలు తరగతలును నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించినప్పటికీ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు బ్రిడ్జి కోర్సులు పేరుతో అక్రమంగా తరగతుల నిర్వహించడం సరికాదన్నారు. ఉల్లాసంగా గడపాల్సిన వేసవి సెలవులను బ్రిడ్జి కోర్సుల నెపంతో విద్యార్థులను మానసికంగా హింసిస్తు న్నారని అన్నారు. తరగతులను నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన రీయింబర్స్‌మెంట్ హామీలను నెరవేర్చాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గండు శివ నాగరాజు, తెనాలి పట్టణ ఉపాధ్యక్షుడు భూమేష్, కోశాధికారి తేజ, సహాయ కార్య దర్శి దినేష్, అఖిల్, పండు, కోట్లు, హేమంత్ పాల్గొన్నారు.

బ్లడ్ వెల్ఫేర్ ఉమా శంకర్‌కి యంగ్ ఇండియా సేవా పురస్కారం

ప్రజాశక్తి - చేబ్రోలు

పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమలశెట్టి ఉఆమశంకర్‌కి యంగ్ ఇండియా సేవా పురస్కారం లభించింది. హైదరాబాదులో నాంపల్లి మదీనా స్కూల్లో యంగ్ ఇండియా పదవ వార్షికోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి పలు రాష్ట్రాలలో రక్తదానం, మోటివేటర్లకు యంగ్ ఇండియా సేవా పురస్కార్ 2025 అవార్డులు ఇచ్చారు. పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ సేవా పురస్కారంఐఏఎస్ అశోకరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ తమ టీం రక్తదానం సర్వీస్ చేసినందుకు ఈ అవార్డు వచ్చిందన్నారు. పురస్కారం తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సంస్థ తరుపున మేము అడగ్గానే రక్తదానం చేసిన రక్తదాతలకు ఈ అవార్డు అంకితం అన్నారు. కార్యక్రమంలో ట్రెజరీ చిలక పాటి సింహాద్రి తోటి రక్తదాన మోటివేటర్ ఎన్జీవోస్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న ఉమాశంకర్, తదితరులు

150వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి : తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఏ సిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 150 రోజులకు చేరుకున్నాయి. దీక్షలో ఎన్ సుబ్బారావు, ఎం. గురవయ్య, ఎ.విజయశ్రీ, ఎస్.కె.ఇమాంబి, యు.రమణ కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, టి.నాగేశ్వరరావు, బి.అంకయ్య, కె.ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 150 రోజుల నుండి కార్మికులు న్యాయంగా తమకు రావలసిన నష్టపరిహారం కోసం దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం అన్యాయమన్నారు. యాజమా న్యంతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఎం.ఆశీర్వాదం, శారమ్మ, వై.యెహోషువ, టి.దుర్గాభవాని, వై.రమాదేవి, డి.నాగమల్లేశ్వరి, ఎం.డి. రహీమ్‌తుల్లా పాల్గొన్నారు.



కొలంకపురి కళా పరిషత్ నాటిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

కొలకలూరు చిన్న రథశాల వద్ద గ్రామానికి చెందిన కొలంకపురి నాటక కళాపరిషత్, శ్రీ సాయి ఆర్ట్స్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు శు క్రవారం రాత్రి గనంగా ప్రారంభమయ్యాయి. పరిషత్ గౌరవాధ్యక్షులు వై.ఎస్.కె.ఎస్. స్వామి, సుద్దపల్లి మురళీధర్ జ్యోతి ప్రజ్వలతో తొలి రోజు సభా కార్యక్రమం ప్రారంభమైంది. పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షులు ఆకుల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో 'సవ్యసాచి' పురస్కారాన్ని తాడేపల్లికి చెందిన ప్రముఖ రంగస్థల నటులు గంగోత్రి సాయికి అందించారు. అలాగే ప్రముఖ సంగీత దర్శకులు తుమ్మల సాంబశివరావు స్మారకంగా రంగస్థల సంగీత దర్శకులు పి లీల మోహనరావును సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రంగస్థల కళారంగాన్ని, కళాకారులను ప్రోత్సహించేందుకు నాటక పరిషత్తులు చేస్తున్న కృషి విశేషమైందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలో నాటక రంగానికి కళాధరణ తగ్గలేదని కొలంకపురి నాటక కళాపరిషత్ ప్రతి ఏటా రుజువు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వరగాని పరిషత్ అధ్యక్షులు పోపూరి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు గుదె పాండురంగారావు, కొండవీడు కళాపరిషత్ అధ్యక్షులు కట్టా శ్రీహరి కూచి రామాంజనేయులు, తిరుమల శెట్టి సాంబశివరావు గోపరాజు రమణమూర్తి, నటులు గోపరాజు విజయ్ కళాపరిషత్ బృందం పాల్గొన్నారు.

తొలి ప్రదర్శనగా కిడ్నాప్...

ఇరు తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలలో తొలి ప్రదర్శనగా కాట్రపాడు ఉషోదయ కళానికేతన్ వారు కిడ్నాప్ నాటికను ప్రదర్శించారు. నాటిక కథాంశాన్ని పరిశీలిస్తే నేటితరం యువత కుటుంబ వ్యవస్థకు దూరంగా ఉంటున్న తరుణంలో స్వార్థ జీవితాలకు అలవాటు పడిపోయారు. తల్లిదండ్రులను సైతం దూరంగా ఉంచటం, అవసరమైతే పిల్లలను కూడా దూరంగా ఉంచి వృత్తి, ఉద్యోగం అంటూ బిజీగా సాగుతున్న ప్రస్థానంలో కుటుంబ విలువలను, సంస్కృతి సంప్రదాయాలను తెలియజెప్పడమే ఇతివృత్తంగా నాటిక సాగుతుంది. నాటికకు రచన దర్శకత్వం చెరుకూరి సాంబశివరావు కాగా సురభి నాగరాజు సంగీతాన్ని సమకూర్చారు. ద్వితీయ ప్రదర్శనగా వీరన్నపాలెం కళానికేతన్ వారి 'ఋతువు లేని కాలం,' నాటికను ప్రదర్శించారు. తృతీయ ప్రదర్శనగా విజయవాడ కళామందిర్ వారి మహాప్రస్థానం నాటికను ప్రదర్శించారు.





పోటీలను ప్రారంభిస్తున్న స్వామి, మురళీధర్, కిడ్నాప్ నాటికలోని సన్నివేశం



వీల్ చైర్స్ అందజేస్తున్న రోటరీ బృందం

భవిత కేంద్రానికి వీల్ చైర్ల బహూకరణ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బాలాజీరావుపేటలోని భవిత కేంద్రంలో శిక్షణ పొందుతున్న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను దఅష్టిలో ఉంచుకుని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో శుక్రవారం వీల్ చైర్లు బహూకరించారు. రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్, పిడుగురాళ్ల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి డి.మురళీకఅష్ణ, పి.రాంబాబు, కన్నెగంటి మురళీకృష్ణ, జి.వెంకటరత్నం, కె. సుబ్బారావు, కె.రాజేంద్రప్రసాద్, అనంత్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు

ఈ డిజిటల్ యుగంలో నాట్య కళను సజీవంగా కొనసాగించడానికి ప్రభుత్వాలు, రాజకీయ వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు చొరవ చూపాలని అంతర్జాతీయ నత్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు, గాయకులు విజ్ఞప్తి చేశారు. అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవ కార్యక్రమం సందర్భంగా 'నాట్య కళను యువతలో ప్రోత్సహించాలి' అంటూ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత, దర్శకుడు కావూరి సత్యన్నారాయణ మాట్లాడుతూ నాట్యం ఒక విశ్వభాష అని, ప్రపంచ ప్రజలను ఏకం చేయగల శక్తివంతమైన సాధనమన్నారు. నాట్యాన్ని మెచ్చని వారుండరని ఒక మహాద్భుత అనుభూతిని, ప్రేరణను అమితానందాన్ని నాట్యకళ అందిస్తుందన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సువిశాల భారతంలో ఎన్నో శాస్త్రీయ, జానపద నాట్యాలు ప్రజాదరణ పొందాయన్నారు. సంగీత విద్వాంసులు మల్లేశ్వరరావు మాట్లాడుతూ నాట్య కళా ప్రాముఖ్యతను దష్టిలో ఉంచుకొని ప్రతి ఏటా ఏప్రిల్ నెల 30న విశ్వవ్యాప్తంగా అంతర్జాతీయ నాట్య దినోత్సవాన్ని యునెస్కో, ఇంటర్నేషనల్ ధియేటర్ ఇన్ స్టిట్యూట్‌లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయన్నారు. నాట్య కళను యువతలో ప్రోత్సహిం చటం, నాట్య కళాకారులను గుర్తించటం, నాట్య కళాశాలలను ఏర్పాటు చేయటం, నాట్యం శిక్షణ ఇచ్చే గురువులను ప్రోత్సహించటం జరగాలన్నారు. నాట్య కళపట్ల సమాజంలో ఉన్న చూపును రూపుమాపి నాటి వారసత్వ సంపదను రాబోయే తరానికి అందించే ప్రయత్నాలు జరగాలన్నారు. కార్యక్రమంలో గాయని యార్లగడ్డ లక్ష్మి, నాట్యరంగ ప్రముఖులు శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు.

రేపు ఆరోగ్యసభ

ప్రజాశక్తి-గుంటూరు : అవగాహన ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక అరండల్‌పేటలోని అవగాహన కార్యాలయంలో షుగర్, బిపి వ్యాధులపై అవగాహన సభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సభలో మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ ప్రధాన వక్తగా పాల్గంటారన్నారు. అన్ని వ్యాధులకూ మూలకారణం అయిన షుగర్ వ్యాదిని అదుపులో ఉంచుకోవటం ఎలా..? జీవనశైలి, ఆహారంలో మార్పులు తదితర అంశాలపై రామ్‌కుమార్ మాట్లాడతా రన్నారు. కావున ఆరోగ్యాభిలాషులు అందరూ హాజరు కావాలని కోరారు.

రెండు రోజులుగా మంచి నీళ్లు బంద్

ప్రజాశక్తి- తాడేపల్లి : గత రెండు రోజులుగా తాడేపల్లి పట్టణంలోని పద్మశాలి బజార్, మున్సిపల్ కార్యాలయం మెయిన్ రోడ్, పోలీస్ స్టేషన్ వెనుక బజార్, యాదవ పాలెం తదితర ప్రాంతాలకు మున్సిపల్ టాపుల ద్వారా వెళ్తున్న మంచినీటి సరఫరా బంద్ అయింది. పైన పేర్కొన్న ప్రాంతాలకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా మంచినీరు సరఫరా అవుతుంది. మోటార్ రిపేర్ రావడంతో ఈ పరిస్థితి నెలకొందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. శుక్రవారం రాత్రికి మోటార్ రిపేర్లు పూర్తవుతాయని, మంచినీరు యథావిధిగా అందిస్తామని ఇంజనీరింగ్ విభాగం అధికారులు వెంకటరెడ్డి తెలిపారు.

రాజధానిలో ప్రధాని మోడీకి ఘన స్వాగతం


మంత్రి లోకేష్‌లో ప్రధాని పలకరింపు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

రాజధాని పునర్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీకి వెలగపూడిలో శుక్రవారం ఘన స్వాగతం లభించింది. గవర్నర్ అబ్దుల్ నశీర్, సిఎం చంద్రబాబు నాయడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, కేంద్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎం.ఎల్.సి.లు అధికారులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు, మంత్రులను ఆయన అప్యాయంగా పలకరించారు.యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పలువురిని సిఎం చంద్రబాబు నాయుడు పరిచయం చేశారు. తొలుత సచివాలయంలో హెలిప్యాడ్ వద్ద దిగిన మోడీ సభా వేదిక వద్ద వచ్చారు. కారులోనే కూర్చొని ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం తిరిగి గవర్నర్, సిఎం, గన్నవరం వెళ్లి వీడ్కోలు చెప్పారు. మధ్యాహ్నం 3.53 నిమిషాలకు వేదికపైకి వచ్చిన ఆయన సాయంత్రం 5.50 గంటల వేదిక దిగి వెళ్లిపోయారు. దాదాపు రెండు గంటలపాటు సభా వేదికపై ఉన్నారు. సభలో ఆయన పవన్ కల్యాణ్‌ను అప్యాయంగా పలకరించి చాక్లెట్ గిఫ్టుగా ఇచ్చారు. అలాగే చంద్రబాబు నాయుడ్ని పొగడ్తలతో ముంచెత్తారు. చంద్రబాబు కూడా ప్రధానిని పొడగ్తలతో ముంచెత్తారు.


ప్రధానికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే గల్లా మాధవి


ప్రధానికి స్వాగతం పలుకుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు


ప్రధానితో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ కరచాలనం


కలెక్టర్,ఎస్‌పితో మాట్లాడుతున్న ప్రధాని మోడీ


కేంద్ర మంత్రి రామ్మోహనరావు అభివాదం



ప్రధానికి ఎంపి బాలశౌరి సన్మానం, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని స్వాగతం


ప్రధానితో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్


ప్రధానికి మంత్రి కొల్లు రవీంద్ర అభివాదం


ప్రధానితో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్


ప్రధాని సభలో మంత్రులు డోలా బాలవీరాంజనేయులు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు


తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌ను పలకరిస్తున్న ప్రధాని


ప్రధానితో మంత్రి నాదెండ్ల మనోహర్


ప్రధాని ప్రసంగించముందే తిరుగుముఖం పట్టిన ప్రజలు


వివిపిలు వస్తున్నారంటూ బారికేడ్లు అడ్డుగా పెట్టిన పోలీసులు


ప్రధానితో ధూళిపాళ్ల నరేంద్ర


మంత్రులు లోకేష్, మనోహర్

ప్రధాని సభ హైలైట్స్..

రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునః ప్రారంభించడానికి ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం రాజధాని అమరావతికి వచ్చారు. వెలగపూడిలోని సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన సభకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. అమరావతి రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తుళ్లూరు

- మోడీ సభకు తరలిరావాలని కోరుతూ రాజధాని గ్రామం తుళ్లూరులో రైతులు,రైతు కూలీలు ర్యాలీ జరిపారు.
- ఉదయం 9 గంటల నుంచి ప్రజలు సభ వద్దకు రావడం ప్రారంభమైంది.
- ప్రధాని మోడీ గం3.53 నిమిషాలకు వేదిక పైకి వచ్చారు. హెలి ప్యాడ్ వద్ద సిఎం,గవర్నర్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు.
- పధాని రాకకు ముందు ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి, జానపద నృత్యాలు అలరించాయి.
- గవర్నార్ అబ్దుల్ నజీర్ సభలో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రసంగం చేయలేదు.
- నాయకులు అందరూ సగం తెలుగు, సగం ఇంగ్లీషులో ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తెలుగు, ఇంగ్లీషుతో పాటు ఒక నిమిషం పాటు హిందీలో మాట్లాడారు. మోడీ తెలుగు, హిందీలో మాట్లాడారు.
- చంద్రబాబు ప్రసంగించేందుకు సిద్ధం కాగానే టిడిపి కార్యకర్తలు, రైతులు లేచి నిలబడి ఆకుపచ్చని కండువాలని చేతులతో తిప్పుతూ 'జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు. కొంతమంది జై భారత్ మాతాకి అంటూ త్రివర్ణ పతకాలను గాలిలోకి ఊపారు.
- చంద్రబాబు,పవన్ కళ్యాణ్, లోకేష్ తమ ప్రసంగాల్లో రాజధాని అమరావతి ఉద్యమం గురించి, ప్రధానంగా మహిళా రైతులు దీర్ఘకాలం పాటు సాగించిన పోరాటం మరువలేనిదని కొనియాడారు.
- ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్‌ను మోడీ వేదికపై కరచాలనం చేసుకున్నారు. దీంతో శ్రావణ్ కుమార్ అభిమానులు సంతోషంతో కేకలు వేశారు.
- పవన్ కళ్యాణ్ తన ప్రసంగంలో రాజధాని నిర్మాణానికి రైతులు 11 వేల ఎకరాలు ఇచ్చారని చెప్పి పొరపాటు గ్రహించి 33 వేల ఎకరాలని సరిచేసుకున్నారు.
- చంద్రబాబు మద్దతుతో కేంద్రం లోని ఎన్డీయే పాలన సాగిస్తోందని, దీంతో ఈ దఫా రాజధాని అమరావతి నిర్మాణానికి మోడీ వరాలు కురిపిస్తారని అనుకుంటే నిరాశ తప్పలేదని కొందరు రైతులు వాపోయారు.
- పోలీసుల మితిమీరిన ఆంక్షలతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అడుగడుగా బారికేడ్లు ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. వేదిక వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది తీసుకెళ్తున్న ఆహార ప్యాకెట్లను సైతం క్షుణ్ణంగా పరిశీలించారు. జేబుల్లో పెన్నులను సైతం సభలోకి తీసుకెళ్లేందుకు అనుమతించలేదు.
- ప్రధాని మోడీ ప్రసంగించక ముందే సభకు వచ్చినవారు ఇంటిదారి పట్టారు. సభ నుంచి వెళుతున్న కొంతమందిని పోలీసులు వెళ్లకుండా అడ్డుకున్నారు.
- సభ ముగిశాక సభావేదిక దగ్గర నుంచి సమీప గ్రామాలైన వెలగపూడి, మల్కాపురం, మందడం, తుళ్లూరు, నేలపాడు, ఐనవోలు, శాఖమూరుకు కాలినడకన ఇళ్లకు చేరుకున్నారు.
- సభా వేదిక వద్దకు వెళ్లేందుకు హడావిడిగా డస్ట్‌తో రోడ్లను మరమ్మతులు చేయడంతో దుమ్ము రేగి రాకపోకలకు ఇబ్బంది కలిగింది.

అమరావతికి మోడీ ఏమిచ్చారు..?

రాజధాని అమరావతికి ప్రధాని మోడీ ఏమిచ్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో బలమైన నాయకత్వం లేకపోవడంతో మోడీ మాటలతో గారడీలు చేస్తున్నారని అన్నారు. శుక్రవారం రాజధాని గ్రామం రాయపూడిలో విజయ్ మాట్లాడుతూ, మోడీ రాజధాని పర్యటన వల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. రాష్ట్ర హక్కులు గురించి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోడీని ప్రశ్నించే స్థితిలో లేరని అన్నారు. ముగ్గురూ ఒకరిని ఒకరు పొగుడుకోవడంలో పోటీపడ్డారని ఎద్దేవా చేశారు.రాజధానికి మోడీ ఏం చేశారో చెప్పాలని నిలదీస్తారనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిలను అడ్డుకున్నారని విజయ్ అన్నారు. అమరావతికి నిధులివ్వక పోయినా.. చట్టబద్ధత కల్పించే విషయాన్ని సైతం మోడీ తన ప్రసంగంలో విస్మరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు, పవన్ కల్యాణ్ కళ్ళు తెరవక పోతే వైసిపికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి పడుతుందన్నారు.